సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 02 | సంచిక : 141 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం, 01 అక్టోబర్ 2025 | పేజీలు : 3



## అభివృద్ధే.. నా ఎజెండా..

- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

2



# ఎన్నికల విధులు పక్కాగా నిర్వహించాలి

- సమన్వయంతో పని చేయాలి
- కోడ్‌పై పూర్తి అవగాహన ఉండాలి
- ఎన్నికల అధికారి రిజ్వాన్ బాషా

**జనగామ, మన చౌరాస్తా :** ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కి సంబంధించి నోడల్ అధికారులకు, రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు ఎన్నికల విధులు, బాధ్యతలు, నిబంధనలపై మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హాజరై మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని ఎన్నికల విధులను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. అధికారులు తమకు ఇచ్చిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు.మాస్టర్ ట్రైనర్లు ఇచ్చే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని, నిర్వహణ ప్రక్రియలో ఏమైనా సందేహాలు, అపోహలు ఉంటే నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బాధ్యత నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారిదేనని, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ సిబ్బంది నియామకం, వారికి పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి సమకూర్చడం మొదలగు ప్రతి అంశాలను క్షుణ్ణం గా పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు.నామినేషన్ల స్వీకరణ నుండి ఫలితాల ప్రకటన వరకు తీసుకోవాల్సిన చర్యలు, నిర్వర్తించాల్సిన బాధ్యతలకు సంబంధించి ఎన్నికల విధులు నిర్వహించే అధికారులు చెక్ లిస్ట్ తయారు చేసుకోవాలన్నారు. మోడల్ కోడ్ ప్రతులు రాజకీయ పార్టీలకు అభ్యర్థులకు అందించి వాటిని అమలు చేసేలా చూడడం, ఎన్నికల ఖర్చుకు సంబంధించి పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహించడం,మొదల గు అంశాల పైన ఎన్నికల నియమ నిబంధనలపైన పట్టు ఉండాలన్నారు. అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ మాట్లాడుతూ మ్యాన్ పవర్, బ్యాలట్, ట్రాన్స్పోర్ట్ మేనేజ్మెంట్, మాడల్ కోడ్ అఫ్ కండక్ట్, బ్యాలట్ పేపర్ ముద్రణ తదితర ఎన్నికల నిర్వహణ బాధ్యతలను చేపట్టే నోడల్ అధికారులు తమ విధులను జాగ్రత్త గా నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, జిల్లా పరిషత్ అదనపు సీఈఓ సరిత, ఎన్నికల నిర్వహణ కై వివిధ అంశాలకు కేటాయించిన ఆర్వో లు, ఏఆర్వోలు, మాస్టర్ ట్రైనర్లు రామరాజ్, సురేందర్ రెడ్డి పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన సజ్జనార్



**హైదరాబాద్, మన చౌరాస్తా :** హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సురక్షిత జీవనానికి పీపుల్ వెల్ఫేర్ పోలీస్ విధానాన్ని తీసుకు వస్తున్నామని పేర్కొన్నారు. సీపీగా కొత్త సంస్కరణలు తీసుకు రావడానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. హైదరాబాద్ సీపీగా తాను చార్జ్ తీసుకున్నానని.. తనకు అవకాశం కల్పించిన తెలంగాణ ప్రభుత్వానికీ ధన్యవాదాలు తెలిపారు.

wanted

విలేకరులు కావలెను



మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.

manachourasta@gmail.com

8555800812 | 9676400812

సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..

మన చౌరాస్తా

The Complete News way



# అభివృద్ధే నా ఎజెండా..

- స్టేషన్‌ఘన్‌పూర్ రూపురేఖలు మారుస్తా
- మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు
- దేవాదుల 3వ దశ పనులకు రూ.1001 కోట్లు
- స్థానిక ఎన్నికలలో కాంగ్రెస్‌ను గెలిపించండి
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**స్టేషన్‌ఘన్‌పూర్, మన చౌరాస్తా :** నా లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధి, నా ఎజెండా ప్రజల సంక్షేమం మాత్రమేనని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కడియం మాట్లాడారు. ఎన్నికల సమయంలో అవకాశం ఇస్తే ఘనపూర్ ను మున్సిపాలిటీ చేస్తా, నిధులు తీసుకువచ్చి మున్సిపాలిటీని అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చానని ఇచ్చిన మాట ప్రకారం జనవరిలోనే మున్సిపాలిటీ చేశానని, మున్సిపాలిటీ అభివృద్ధికి 50 కోట్లు మంజూరు తీసుకువచ్చానని వెల్లడించారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలలో ఎక్కువ నిధులు మనకే వచ్చాయని తెలిపారు. మనపై ఉన్న ప్రేమతో ఎక్కువ నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి కి నియోజకవర్గ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పనులు అన్నింటిని ఏడాదిలో పూర్తి చేస్తానని అన్నారు.దేవాదుల 3వ దశ ప్యాకేజీ 6 పనులను కాంట్రాక్టర్లు చేయలేమని వదిలేసారని దింతో నాలుగు నియోజకవర్గాల పరిధిలో 78వేల ఎకరాలకు సాగు నీరు అందించనున్న ఈ పనులను పూర్తి చేయాలనీ సీఎం దృష్టికి తీసుకు వెళ్ళగానే వెంటనే సవరించిన అంచనాలతో 1001 కోట్ల మంజూరు చేశారని తెలిపారు. దీని ద్వారా జఫర్ గడ్ మండలంలో ఉప్పుగల్ చెరువు, జఫర్ గడ్ పెద్ద చెరువును రిజర్వాయర్ గా చేసుకోబోతున్నామని, ఒక్క జఫర్ గడ్ మండలంలోనే 10వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు. ఏడాది కాలంలో దేవాదుల పెండింగ్ పనులు, గండి రామారం కుడి కాలువ మరియు లిఫ్ట్ పనులను పూర్తి చేసి నియోజకవర్గంలోని ప్రతీ ఎకరానికి సాగు నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జరుగుతుందని అందుకే కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పని చేస్తున్నాని వెల్లడించారు. పనిలేని వారి మాటలు నేను పట్టించుకోనని, నా లక్ష్యం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమం మాత్రమేనని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులను మాత్రమే గెలిపించాలని, అందురూ ఒకే పార్టీ వారు ఉంటే అభివృద్ధి సుగమం అవుతుందని అందుకే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించి అభివృద్ధికి సహకరించాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దేశంలో ఏ పార్టీ, ఏ ప్రభుత్వం తీసుకొని సహసోపేత నిర్ణయం సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్నారని అన్నారు. బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి, గవర్నర్ కు పంపించినట్లు తెలిపారు. బిసిలపై ప్రేమ ఓలకబోసే పార్టీలు బిసి రిజర్వేషన్లకు మద్దత్తు తెలపాలని కోరారు. బిఆర్ఎస్, బీజేపీ పార్టీలతో పాటు అన్ని రాజకీయ పక్షాలు ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించాలని, ఎవరైనా కోర్టుకు వెళ్లినా కేసులు ఉపసంహారించుకోవాలని కోరారు. జనాభా ప్రాతిపదికన అవకాశాలు రావాలని, అనవసరపు మెలికలు పెట్టి బిసిల అవకాశలను దెబ్బతీయవద్దని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, ఘన్‌పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, చిల్పూర్ దేవస్థాన కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, పీఏసీఎస్ చైర్మన్ కర్ణాకర్ రావు పాల్గొన్నారు.

# కుటుంబ సభ్యులతో కలిసి ఉండాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**



**హనుమకొండ, మన చౌరాస్తా :** నిరంతరం విధులు నిర్వహించి నేడు పదవీవిరమణ చేసిన పోలీస్‌అధికారులు ఇకనైనా తమ కుటుంబ సభ్యులతో గడపాలని వరంగల్‌పోలీస్‌కమిషనర్‌తెలిపారు. వరంగల్‌పోలీస్‌కమిషనరేట్‌సుధీర్ఘ కాలం పని చేసి పదవీవిరమణ చేసిన పోలీస్‌అధికారులను రంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేసారు. పదవీ విరమణ పొందిన వారిలో ఎస్‌ఐలు జే. మనోహర్ రాజు, వి. చంద్రమౌళి, ఆర్. ఎస్. ఐ యండి నయీమ్, ఏ.ఆర్.ఎస్.ఐలు స్. కుమారస్వామి, ఎస్. డి సుజావుద్దీన్, జే. ప్రభాకర్ రెడ్డి, వి. సారయ్య వున్నారు. ఈ సందర్బంగా పోలీస్‌కమిషనర్‌మాట్లాడుతూ మీ సేవలు నేటి తరం పోలీసులకు అదర్శంగా నిలుస్తాయని, నేటి ఈ ప్రశాంత వాతావరణానికి మీ సేవలే కారణమని, మీ అందించిన సేవలు మరువమని పోలీస్‌కమిషనర్‌తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్, ఏసీపీ నాగయ్య, ఆర్‌ఐలు సతీష్, స్పర్జన్ రాజ్, ఆర్.ఎస్. ఐ శ్రవణ్ తో పాటు పదవీ విరమణ పొందిన సిబ్బంది కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



## అన్నదానం మహా దానం

**చేర్యాల, మన చౌరాస్తా :** అన్నదానానికి మించిన దానం మరొకటి లేదని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ పూజారి శెట్టే యాదగిరి అన్నారు. శ్రీదేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని రాంపూర్ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం వద్ద ప్రతిష్టించిన దుర్గ మాత అమ్మవారికి మంగళవారం ప్రత్యేక అలంకరణ చేపట్టి పంచామృతాభిషేకం, మహామంగళహారతి తీర్థప్రసాద వితరణ చేపట్టారు. ఆలయ పూజారి శెట్టే యాదగిరి ఆధ్వర్యంలో దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ మేరకు భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు మహా అన్నదానం చేయగా పెద్ద ఎత్తున స్వీకరించారు. ఈ సందర్బంగా పూజారి యాదగిరి మాట్లాడుతూ. సేవ, దానాలు చేసే ప్రతి ఒక్కరు ఆలయాలలోనే కాకుండా ఆకలితో అలమటిస్తున్న వారికి కడుపునిండా అన్నం పెట్టి నిరుపేదలకు సేవ చేయడంలో ఎంతో సంతృప్తిని ఇస్తుందని అలానే గొప్ప విషయం అన్నారు. అలానే ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో బాగుండాలని దుర్గామాత అమ్మవారిని వేడుకున్నట్లు యాదగిరి తెలిపారు. అన్నదాన కార్యక్రమానికి 50కేజీ ల బియ్యని అందజేసిన బొప్పనపల్లి బాలేష్‌ను అభినందించారు.



## లంబాడీల భవిష్యత్‌పై కార్యాచరణ ప్రకటన

**హుస్నాబాద్, మన చౌరాస్తా :** హుస్నాబాద్ పట్టణంలోని జికే ఫంక్షన్ హాల్‌లో ఆదివారం గిరిజన సంఘాల సమావేశం జరిగింది. ఈ సందర్బంగా నాయకులు మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు ఖరారు చేయడం వల్ల గిరిజన సమాజాలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాజా 2024 కుల గణన ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కొంతమంది కాంగ్రెస్‌కు చెందిన గోండు, ఆదివాసి నాయకులు సుప్రీంకోర్టులో పిటిషన్ వేసి బంజారాలను ఎస్టీ జాబితా నుండి తొలగించేందుకు కుట్రపూరిత ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తాయి. రాష్ట్ర మంత్రివర్గ సభ్యురాలు సీతక్క ఢిల్లీలో ధర్నా చేయడం “సిగ్గు మాలీన చర్య”గా పేర్కొన్నారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి స్పందించకపోవడం ప్రభుత్వ అసలు వైఖరిని బయటపెట్టిందని వ్యాఖ్యానించారు. భవిష్యత్ కార్యాచరణలో భాగంగా ఈ నెల 8న హుస్నాబాద్‌లో 10 వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు బంజారా నాయకులు ప్రకటించారు. ప్రతి తండా నుండి సమాజం తరలి వచ్చి ఏకతను ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో లావుడియా బిక్షపతి, బానోత్ హేమ , భూక్య రవి, గుగులోతు తిరుపతి, గుగులోతు రాజు, ధరావత్ తిరుపతి , భూక్య కృష్ణా, నునావత్ మోహన్ , మాలోతు హరియా, బానోత్ అనిల్ , లావుడియా రేనా, బానోత్ రాములు,లక్‌పతి నాయక్ పాల్గొన్నారు.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**



**వరంగల్, మన చౌరాస్తా :** రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ జెడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికలను పకడ్బందీగా, ప్రశాంతంగా, నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కలెక్టర్ డాక్టర్ సత్య శారద జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థ ల ఎన్నికల నిర్వహణ పై అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన లతో కలసి ఆర్డీఓ లు, ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. నోటిఫికేషన్ విడుదలైన తరువాత నామినేషన్ పత్రాల స్వీకరణ నుంచి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ పూర్తయ్యే వరకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ తమకు అప్పగించిన విధులను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఎన్నికల హ్యాండ్ బుక్ లోని ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన తెచ్చుకోవాలన్నారు. పొరపాట్లకు ఆస్కారం ఇవ్వవద్దని.. అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నోడల్ అధికారులు ప్రతి రోజు రిపోర్ట్ లు నిర్ణిత ఫార్మాట్ లో సమర్పించాలని తెలిపారు. జిల్లాలో మాన్ పవర్ మేనేజ్మెంట్, బ్యాలెట్ బాక్సుల మేనేజ్మెంట్, ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్మెంట్, శిక్షణా కార్యక్రమాల నిర్వహణ, మెటీరియల్ మేనేజ్మెంట్, ఎక్స్‌పెండిచర్ మానిటరింగ్, మీడియా కమ్యూనికేషన్, హెల్ప్‌లైన్ & కంప్లైంట్స్ రెడ్రెస్సల్, తదితర విభాగాల వారీగా సంబంధిత నోడల్ అధికారులు, జిల్లాలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎలాంటి అంతరాయం లేకుండా జరిగేందుకు ప్రతి విభాగానికి నోడల్ అధికారులను నియమించామని, ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు బాధ్యతాయుతంగా నిర్వర్తించాలన్నారు. ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలన్నారు. జిల్లా ప్రజలందరూ ఎన్నికల నియమావళిని పాటించి, శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ సమావేశం లో ఆర్డీఓలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి, ఎన్నికల ప్రత్యేక అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా భద్రకాళి జన్మోత్సవం

**భీమదేవరపల్లి,మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేరుపల్లి మండలం వీరభద్ర స్వామి దేవస్థానం కొత్త కొండ నందు శ్రీ భద్రకాళి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా 9వ రోజు శ్రీ భద్రకాళి జన్మోత్సవం రూపంలో అలంకరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కిషన్ రావు, అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.




## బెల్ట్ షాపు నిర్వాహకుడిపై కేసు నమోదు

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** భీమదేవరపల్లి గ్రామంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న బెల్ట్ షాప్ పై ముల్కనూర్ పోలీసులు దాడి చేసి రూ.4,400 విలువగల మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఆ నిర్వాహకుడు కొమరయ్యపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ షెడ్యూల్ ఉన్నందున ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని పాటించాలన్నారు.



## దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన వరంగల్ కలెక్టర్

**వరంగల్, మన చౌరాస్తా :** దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ బల్దియా కమిషనర్ చాహత్ బాజ్పాయ్, డీసీపీ షేక్ సలీమా, ఏసీపీలతో కలిసి వరంగల్ పట్టణంలోని రంగలీల మైదానంలో చేస్తున్న ఏర్పాట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అవసరం కలవకుండా అవసరము ఏర్పాట్లు చేయాలన్నారు. పర్వదినం సందర్భంగా రంగలీల మైదానంలో అంగరంగ వైభవంగా వేడుకలు జరుగుతున్న దృష్ట్యా అవసరమగు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఎలాంటి అలసత్వానికి తావు లేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చిత్తశుద్ధితో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ కోరారు. కార్యక్రమంలో శాఖల జిల్లా అధికారులు, బల్దియా అధికారులు దసరా ఉత్సవ కమిటీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## ఉద్యోగులకు విరమణ సహజం

- **మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి**

**జనగామ, మన చౌరాస్తా :** ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ సహజం అని జనగామ సెకండ్ గ్రేడ్ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో అటెండర్ గా విధులు నిర్వహించే గౌర్రె మల్లయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కమిషనర్ మహేశ్వర్ రెడ్డి హాజరై అటెండర్ మల్లయ్య, లక్ష్మి దంపతులను శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 36 ఏళ్ల సర్వీసులో పారిశుధ్య కార్మికుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన మల్లయ్య అటెండర్ గా పదోన్నతి పొందడం జరిగిందన్నారు. డిప్యూటేషన్ పై 11 ఏళ్లు పారిశుద్ధ విభాగంలో ఉత్తమ జవాన్ గా తన సేవలు అందించి ఉన్నతాధికారుల మన్ననలు పొందినట్లు తెలిపారు. మల్లయ్య శేష జీవితం సుఖమయంగా కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం ఉద్యోగ విరమణ పొందిన మల్లయ్యను మున్సిపల్ కమిషనర్ వాహనంలో గౌరవంగా ఇంటికి సాగనంపారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ గజ్జల రాములు, ఆర్ఐ కృష్ణవాసు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు గోపయ్య, శేఖర్, మధు, శ్రీకాంత్, యాకుబ్, శరత్ మోహన్, కుమార్, అటెండర్ షాహిన్, జవాన్లు తిరుమల, లక్ష్మణ్, ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదినం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్ కుమార్ జన్మదిన వేడుకలు భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మండల సురేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన వ్యక్తిగా ప్రజలు గుర్తించి రెండుసార్లు సతీష్ బాబు నువ్వు ఎమ్మెల్యేగా గెలిపించారని అందుకే ప్రజల రుణం తీర్చుకునే విధంగా ప్రతి పల్లెను 10 ఏళ్లలో అభివృద్ధి బాటలో తీసుకువెళ్లాడని అటువంటి మహానాయకుడు పది కాలాల పాటు చల్లగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి వంగర వి, మాజీ ఎంపీపీ జక్కుల అనిత, మాజీ ఎంపీటీసీ అప్పని పద్మ, నాయకులు శనిగరపు సదానందం, దార్నశ్రీనివాస్ రాజు, సంపత్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం కల్తీ చేస్తున్నరు : ఫిరోజ్



**బచ్చనపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట మండలంలో ఉన్న వైన్స్ లలో కల్తీ మద్యం విక్రయాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ మండల కోఆర్డినేటర్ ఎండి ఫిరోజ్ ఆరోపించారు. ఆ మద్యం సేవించి అనారోగ్యం పాలై మృతి చెందే అవకాశం ఎక్కువగా ఉందని అన్నారు. ఈ విషయంపై అధికారులకు సమాచారం అందిస్తే టెండర్ల విషయంలో బిజీగా ఉన్నామని సమాధానం చెప్పడం సరికాదన్నారు. అధికారులు విచారణ చేపడితే కల్తీ మద్యాన్ని కట్టడి చేయొచ్చన్నారు. మండల ప్రజలు మద్యం విషయంలో జాగ్రత్త వహించాలని, కల్తీ మద్యం సేవించవద్దని కోరారు.